పత్రికా ప్రకటన తేది. 24.06.2021

ఈ నెల 28 వ తేదిన హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో జరిగే భారత మాజి ప్రధాన మంత్రి శ్రీ పి.వి నరసింహారావు గారి శత జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలకు గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు హాజరవుతారని, శతజయంతి వేడుకల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు శ్రీ కె. కేశవరావు తెలియజేశారు.

గురువారం బిఆర్ కెఆర్ భవన్ లో నిర్వహించిన సమావేశంలో కమిటీ చైర్మన్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేశ్ కుమార్ శతజయంతి వేడుకల ఏర్పాట్ల పై సమీక్షించారు. శత జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ అర్వింద్ కుమార్, జిఏడి ముఖ్యకార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ అంజనీకుమార్, ప్రోటోకాల్ డైరెక్టర్ శ్రీ అర్విందర్ సింగ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం